
కథ

# నాయనా నువ్వు చచ్చిపోవద్దే!

## డా. తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం



"అమ్మా! ఆకలయితాంది. ఈ పొద్దైన కొంత తిండి పెట్టేదుందా?" వురుక్కుంటూ వచ్చిన సాయిలు గస పోసుకుంటూ ఇంట్లో కొచ్చీ రాంగనే మొదలేసినాడు. రాండ్లమ్మ పోచమ్మ యాడ ముడుక్కుని పండుకుందో గానీ బదులు పలకలే. రేకుల షెడ్డు పక్కనున్న తడికెగది తలుపు తోసి చూసినాడు సాయిలు.

నల్ల బండ గట్టుమీద మోకాళ్లు పొట్టలోకి దూర్చి ముణుక్కుంట పండుకున్న సైదులు అగప డినాడు. సాయిలుకన్న రెండేండ్లు చిన్నవాడు సైదులు. వానికి మూడు దినాలకో తూరి జొర మొస్తుంది. కాళ్లు చేతులు టెంకాయ పరక పుల్లల మాదిరి వుంటయి. ఇద్దరూ అయిదు క్లాసులదాంకా అట్లట్ల బడికి పోయి పూర్తిగా విడిచి పెట్టినారు.

''అమ్మ యాడకు పోయిందిరా? ఈ పొద్దైన రొట్టెలయినా చేసిందా లేదా?'' ఏడుపు గొంతుతో అడిగినాడు సాయిలు. రెడ్డి మనుషులచ్చి అమ్మను తోల్కపోయినారు. పొద్దున్నే పోయింది... ఇంత దంక రాలే... నేనూ ఏమీ తినలా... ఆకలైతాంది. పొట్టలో నొప్పి లేస్తాంటే పండుకున్నా ''సైదులు ఆయాస పడుతూ చెప్పి కండ్లు మూసుకున్నాడు.

కడుపులో మంట పెడుతోంటే ఇన్ని నీళ్లయినా తాగుదామని కుండ మూత తీసి చూసినాడు సైదులు. బోరు దగ్గరకు పోయి నీళ్లు కూడా తెచ్చి నట్టు లేదు... అడుగున ఇన్ని నీళ్లు మిగిలినై.

''థూ నీళ్లు కూడ లెవ్వు'' అంటా సైదులు పక్కన కూలబడినాడు.

''సూరిగాడి వాండ్ల నాయన ఇసం తాగి సచ్చి పోయినాడు కదా.. ఆళ్లింటికి గవుర్మెంటు జీపులో ఎవురో వచ్చినారు. బియ్యం మూట, దుడ్లు ఇచ్చి పోయినారంట దినాలు చేసే దానికి. మల్ల కూడ మస్తుగ దుడ్లిస్తరంట.. ''కొత్త కబురు చెప్పాడు సాయిలు.

''బీసన్న మామ ఎందుకట్ల ప్రాణం తీసుకు న్నాడే? నాయనా అంట ఏడుస్తున్నడు సూరి గాడు... దుడ్లిస్తే వాండ్ల నాయన బతికొస్తడా?''ఏ డుపు గొంతుతో అన్నాడు సైదులు.

బీసన్న ఎందుకు చచ్చిపోయిండో సాయిలుకు ఎట్ల తెలుస్తది?

ఈ పొద్దిస్తరంట రేపిస్తరంట అంటూ ఎరువుల కోసం మూడు తూర్లు కర్నూలు పోయి వచ్చినాడు. గంటలు గంటలు ఎండలో నిలబడి వుత్త చేతులతో వెనక్కి రావడమే అయింది. నాలుగో తూరి పొయ్యి నప్పుడు ప్రాణం విసిగి పోయిన రైతులు ఎరువుల మూటలు తెచ్చిన లారీ మీదకు ఎగబడినారు. అందిన కాడికి మూటలు ఎత్తుకపోతుంటే తానూ ఒక మూట దొరికించుకుని వురికినాడు బీసన్న.

అంతలోనే పోలీసులొచ్చి లాఠీలతో చావగొట్టి మందిని తరమబట్టినారు. కాలు విరిగి కుంటు కుంటా కొంప చేరినాడు బీసన్న . ఎరువులు లేక వెలవెల బోయిన చేను చూసి బీసన్న గుండె విల విల లాడింది. వచ్చే దినాలలో చీకటే గానీ వెలుగు కనబడలే. అప్పు బరువు గుండె మీద బండయింది. చావే దిక్కని పురుగుల మందు తాగేసినాడు. ఆఖరి కోరికగా 'దేవుడా ఈ పురుగుల మందు కల్తీది కాకుండ చూడు' అని వేడుకున్నాడు.

పిల్లకాయలిద్దరూ ఆకలికి తట్టుకోలేక డబ్బాలు వెదక బట్టినారు. అంత రాగిపిండి కనబడితే బొక్కి నాడు సాయిలు. పిండి గొంతులోకి, ముక్కులోకి పోయి దగ్గొచ్చింది. అన్నకు నీళ్లిచ్చి తానూ ఒక లోటా నీళ్లు తాగినాడు సైదులు. వుత్త కడుపులో నీళ్లు పడగానే బొళుక్కున కక్కుకున్నాడు.

''అమ్మా, నాయన ఇంకా ఏ ఏళకు వస్తరో...''అ నుకుంట వీధిలోకి తొంగి జూసినారు.

చేని గట్టున నిలబడి వున్నాడు వీరన్న. అప్పు చేసి కొనుక్కొచ్చిన విత్తనాలు కొప ముంచినాయి. అదునుదప్పి పడ్డ వాన మూలిగే నక్క మీద తాటి పండు పడినట్టు దెబ్బకొట్టింది.

ఈ ఏడాదైనా శనక్కాయ పంట మంచిగ వస్తే అప్పు కొంతైనా చెల్లబెట్టాలని ఆశ పెట్టుకుని వుండే వీరన్న.

మూడేండ్ల నుండి అప్పుమీద అప్పుచేసి విత్త నాలు, ఎరువులు కొని రెక్కలు ముక్కలు చేసు కున్నా వచ్చింది వడ్డీలకే చాలకపాయె. నలుగురు మనుషులు రెండు పూటల తినేది కష్టమైపాయె. పిలగాండ్లు బక్కచిక్కిపోయిరి. పశువుల కొట్టమూ, తన ఇల్లు ఒకే మాదిరిగా వుండె. వానొస్తే ఇంటి నిండ నీళ్లు, ఎండొస్తే వేడెక్కి మాడ్చేసే రేకుల కప్పు.

అప్పిచ్చిన రెడ్డి దినాము మనిషిని ఇంటి మీదకు పంపిస్తుండె. మొకం చూపించలేక ఎన్నాళ్లు తప్పించుక తిరిగేది? భూమి అమ్మితే తప్ప అప్పు తీర్చలేదు. చేను అమ్మేస్తే ఇక బతికేది దేనికి?

పెండ్లానికి, పిలగాండ్లకు కూడుగుడ్డ ఇచ్చేదా నికి చాతకాక పోయినాక అందరితో 'థూ' అనిపిం చుకుని బతికేకన్న బీసన్న లెక్క పురుగుల మందు తాగి చచ్చేది మేలు ''అనుకుంటా నెత్తిన చేతులు బెట్టుకుని చేనిగట్టున కూల బడినాడు వీరన్న.

''నువ్వింకా ఈడనే కూచుండావా? రెడ్డి మను షులొచ్చి నీ పెండ్లాన్ని దొర పిల్చుకురమ్మన్నడని తోల్కపోయినారంట... అదేందో పోయి చూడు రా...''ఆ పక్క పోతున్న నరసయ్య చెప్పి పోయి నాడు.

ఆ మాట వినగానే వీరన్న జిగ్గున లేచినాడు. తల మీద పాగా వుండేది వూడేది చూసుకోకుండా రెడ్డి ఇంటికి ఎలబారినాడు.

రెడ్డి ఎదురుగా కనపడంగనే తలగుడ్డ తీసి చేతిల పట్టుకున్నడు వీరన్న. రెడ్డి మొగంలోకి చూడ లేక కిందికి చూస్తా ''ఏంది దొరా పోచమ్మను పిలి పించినారంట...''అంటా గొంతు పెకల్చుకుని అడి గినాడు.

''నువ్వింకా రాలేదేమా అనుకుంటాండ. వచ్చి నావా వీరన్నా? ఒక గంట పెండ్లాం కనబడక పోతే వురుక్కుంట ఒచ్చినవు. నా బాకీ కట్టే దానికి మాత్రం తప్పించుక తిరుగుతున్నావు. వడ్డీ జమ కట్టి నీ పెండ్లామును పిల్చుకపో... అంతదంక మా ఇంటిదానికి సాయం చేస్తా వుంటదిలే''అన్నాడు రెడ్డి మీసాలు దువ్వుకుంట.

వీరన్న కండ్లు ఎఱ్ఱగయినాయి. నోట మాటపె కల్లే ... కోపమొచ్చింది. రోసమొచ్చింది. దుఃఖమొ చ్చింది. వడ్డీ కట్టని మాట నిజమే. అట్లని వడ్డీ బదులు నా ఆడదాన్ని కుదువబెట్టుకుంటారా? ఇదేమి న్యాయం?

వడ్డీకి బదులు నా ఎద్దుల్ని తోలక వస్తా దొరా. పోచమ్మను అంపించు. బిడ్డలు ఎదురు చూస్తా వుంటారు.''చేతులు జోడించి చెప్పినాడు వీరన్న.

***

ఏ వేళకి అమ్మా, నాయనా ఇంటికి రాకపోతే పిల్లోళ్లిద్దరికి గుండెల్లో గుబులు మొదలయింది.

''సూరిగాడి నాయన మాదిరి మా నాయనా విషం తాగేసిండో ఏమో.. ''ఆకలితో, జొరంతో, నీర



## దర్శకావతారమెత్తిన రాణీ!

హీరోయిన్‌గా అవకాశాలు తగ్గుతున్నాయని కాబోలు, రాణీ ముఖర్జీ దర్శకత్వం వైపు మళ్ళు తోంది. షాహిద్ కపూర్ సరసన ఆమె నటిస్తోన్న 'ఆడిప్పా' చిత్రంలో తను ఉన్న కొన్ని సన్నివేశాలకు తనే దర్శకత్వం వహించుకుంటోందట. యష్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం పంజాబ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. దీని దర్శకుడు అనురాగ్ సింగ్ కొత్తవాడు. అతని దర్శకత్వంలో తను నటిస్తున్న సన్నివేశాలు సరిగ్గా రావటం లేదని ఆమె అభిప్రాయమట. దాంతో అతన్ని పక్కకు నెట్టి తను ఉన్న సన్నివేశాలకు తనే 'యాక్షన్', 'కట్'లు చెప్పుకోవడం మొదలుపెట్టిందట. కొత్తవాడు కావడంతో దర్శకుడూ ఏమీ అనలేక వెనక్కు తగ్గాడట. పైగా యష్‌రాజ్ ఫిలిమ్స్ అంటే రాణీకి సొంత కుటుంబం లాంటిది. యష్ చోప్రా తనయుడు ఆదిత్య చోప్రాతో ఆమె ప్రేమలో ఉందని చాలా కాలంగా వదంతులు వస్తున్నాయి.

సంతో మూసుకు పోతున్న కండ్లు విప్పి భయంగా అన్నాడు సైదులు.

''అప్పుడైతే మనకి కూడ గవుర్మెంటు దుడ్లు! బియ్యం ఇస్తుందేమో'' అన్నాడు సాయిలు మూడు రోజులుగా కడుపు మాడుతున్న సాయిలుకు వేడి అన్నం రొయ్యల పులుసు తినొచ్చునన్న వూహ మన సులో మెదిలి నోట్లో నీళ్లూరినాయి. కడుపులో పేగులు గుర్రుమని అరచినాయి.

మీ నాయనొచ్చినాడేమిరా? రెడ్డి కాడికి పోయి మీ యమ్మను పిల్చుకొస్తనని పోయినాడే ''ఇంటికి పోతున్న నరసయ్య లోపలికి తొంగి చూసి సాయిల్ని అడిగినాడు.

తలకాయ అడ్డంగా తిప్పినాడు సాయిలు. నాయనకేమయిందా అని వాడికి భయమయినాది.

నరసయ్య అట్ల పోతుండగానే పటపట చిను కులు రాలబట్టింది. వానలో తడుసుకుంటు ఇంటి కొచ్చినాడు వీరన్న. వాన నీళ్లతో కలిసి కండ్లనీళ్లు చెంపల మీదకి జారుతున్నై.'' 'వడ్డీకి బదులు ఎడ్లను తోలి పెండ్లాన్ని ఇడిపించుకునే కరవు పట్టింది కడాకు' అనుకుంటా వచ్చినాడు.

'నాయినొచ్చినాడు' అని అరుస్తా ''అమ్మెక్కడ నాయనా?''అంటు వీధిలోకి వురికి నారు పిల్లోళ్లు.

వాళ్లను పల్కరీయ కుండనే కొట్టంలో ఎడ్లకాడికి పోయినాడు వీరన్న. వాటి మూపు నిమిరి, తడిసిన ఎండుగడ్డిని నోటికందించి బయటకు తోలు కొచ్చినాడు.

చిటపట మంటూ మొదలైన వాన జోరందు కుంది. వీరన్న మనసులో కుళ్లిపోయే శనక్కాయ గురించిన ఆలోచన రాలే. రెడ్డి ఇంటి నుండి కదల్లేని పోచమ్మ లోలోపల అవమానంతో, సిగ్గుతో దిగుల్లి పోవడమే మెదుల్తోంది.

బురదతో చిత చిత లాడుతున్న మట్టి రోడ్డు మీద మెడలోని మువ్వలు ఘణిల్లు ఘణిల్లుమని కదిలించుకుంటూ యజమాని వెంట నడుస్తు న్నాయి. నోరులేని మూగ జీవాలు.

రెడ్డి పశువుల కొట్టంలో ఎడ్లను కట్టేసి నిలబడి నాడు వీరన్న.

''దుడ్లు కట్టినాక ఎడ్లను తోలకపో వీరన్నా నీ పశువులు నాకేల?'' వుదారంగా చెప్పినాడు రెడ్డి.

లోపలున్న పోచమ్మను పిలిపించినాడు. చీరె కొంగు మొగం మీదకు కప్పుకుని మొగుని వెంట నడిచింది పోచమ్మ.

మొగుడిని చూసే పాటికి కడుపులో దుఃఖం పైకి తన్నుకొచ్చింది. ఆయమ్మకు. ద్రౌపది మాదిరి ప్రతిన బూనే దానికి రాచబిడ్డ కాకపాయె.

విడవకండా పడ్తున్న వాన పోచమ్మ పాలిట వర మయింది. ఏమయిందంటూ గోకి అరిచే వాండ్లు! ఆగి పలకరించే వాళ్లు తోవలో ఎదురుపడలే.

ఇంటికి రాంగనే పిల్లోళ్లనిద్దర్ని దగ్గరకు తీసు కుంది పోచమ్మ.

''ఇంత సేపు ఆడ నిలబడి పోతివేందమ్మా?'' అంటూ అమ్మను చుట్టుకున్నారు.''అమ్మా ఆకలయి తోందే'' అన్నట్టు వినబడింది. పోచమ్మకు. నేరుగా పొయ్యి ముట్టించే దానికి పోయింది.

ఇంట్లోకి రాకండా అట్లనే పశువులకొట్టంలో దూరినాడు వీరన్న. తప్పిపోయిన దూడలకోసం వెదికే ఆవులా అలిగం తిరిగాడు. ఎద్దులను కట్టే రాటలు బోసిగా వున్నాయి. ఆపైన నెమ్మదిగా వచ్చి తడికిల గదిలో నల్లబండ పైన బాధల నుండి విముక్తి నిస్తానురా అన్నట్టు పిలుస్తోంది. నెమ్మదిగా లేచి డబ్బా చేతిలోకి తీసుకున్నాడు.

***

పొయ్యి ముట్టిస్తున్న పోచమ్మకు వూరివూరి దగ్గొ స్తోంది. తడి కట్టెలు అంటుకోక ఇల్లంతా పొగలే చింది. రాజుకుని రాజుకుని మంట అంటుకుంది. పోచమ్మగుండెలో అవమానంలా భగ్గున మండింది పొయ్యి. ఎసరు పెట్టి ఎక్కడో దాపెట్టిన పిడికెడు నూకలు తీసి ఎసట్లో పోసింది. వుడికి నాక నీళ్ల మాదిరి వున్న ఆ గంజిలోకి ఇంత వుప్పు వేసి లోటా ల్లోకి వంచింది.

పిలగాళ్ల కోసం చూస్తే ఇద్దరూ లేరు. పోచమ్మకు ఎందుకో భయమయింది. పక్కనున్న తడికెల గది లోకి తొంగి చూసింది.

బండ మీద పడుకున్న వీరన్న కాళ్లదిక్కున కూచున్న పిల్లల్ని చూసి కుదట పడింది. అంతలో వీరన్న చేతిలో వున్న పురుగుల మందు డబ్బాను చూసింది. గుండె ఆగినట్టయింది.

''నాయనా నువ్వు చచ్చిపోవద్దే... బీసన్న మామ లెక్కన పురుగుల మందు తాగి చచ్చిపోకే నువ్వు లేకుంటే అమ్మను రెడ్డి మనుషులు తోల్క పోతే ఎవరు పిల్చుక వస్తరే?''అంటూ దీనంగా నాయన కాళ్లను చుట్టుకున్నరు సాయిలు, సైదులు.


వీరన్న లేచి కూర్చున్నాడు. పెండ్లాం మొగం లోకి చూసినాడు. చేతిలోని విషంకేసి చూసినాడు.

''చేను రెడ్డికే అమ్మేసి అప్పు తీర్చేయి. ఈ ఊరిడి సిపెట్టి యాటికన్నా పోయి మట్టి పని చేసుకుని బతుకుదాం. నన్ను, పిల్లోళ్లనీ అన్యాయం చెయ్యకు. '' వీరన్న చేతిలోని పురుగుల మందు బయటకు విసిరేసి అంది పోచమ్మ.

*

## సైఫ్‌ను కాదని షారుక్‌కు ఔనన్న కరీనా

కరీనా కపూర్ హృదయంతో కన్నా మెదడుతో ఎక్కువ ఆలోచిస్తుందట. ఇటీవల ఆమెకో వింత సమస్య వచ్చింది. తన ప్రియుడు సైఫ్ అలీఖాన్ ఇస్తున్న రాక్ సంగీత ప్రదర్శన, ఆమె అంతకు ముందే పాల్గొంటానని మాటిచ్చిన షారుక్ ఖాన్ నిర్మాణంలోని నృత్య ప్రదర్శన ఒకే సారి ఒకే సమయంలో జరిగాయి. ఆమె చివరకు ప్రియుడు సైఫ్ అలీఖాన్‌ను కాదని షారుఖ్ నిర్వహిస్తున్న నృత్య ప్రదర్శనకే హాజరయింది. ఆమెకు చాలా కాలంగా షారుక్‌తో మనస్పర్థలు ఉన్నాయి. ఎందుకంటే, అతని 'కల్ హో నహో' చిత్రంలో నిజానికి ప్రీతి జింటా బదులు కరీ



నానే నటించాలి. కాని ఆమె ఆ పాత్రను తిరస్కరిం చింది. అప్పటి నుండి ఆమెకూ షారుక్‌కూ అంతగా పొసగదు. ఇప్పుడీ నృత్య ప్రదర్శననూ కాదంటే, దూరం మరింత పెరుగుతుందని భావించి దానికి హాజరవ్వాలనే నిశ్చయించుకుంది. తన రాక్ ప్రదర్శ నకు కరీనా హాజరైతే చాలా ఉత్సాహం కలుగుతుందని సైఫ్ చాలా సార్లు చెప్పాడు, మరి అతను బాధపడడా అని అడిగితే, ''నాకు వేరే మార్గం లేదు. నేను ముందు షారుక్‌కి ప్రామిస్ చేసాను. కొన్ని సార్లు మనం వృత్తి రీత్యా ప్రవర్తించవలసి వస్తుంది. అన్ని సార్లు హృద యంతో ఆలోచించి పనులు చేయలేం. అయినా సైఫ్‌కు ఈ లోటును ఎలా తీర్చాలో నాకు తెలుసు,'' అంటూ ఓ కొంటె సమాధానమిచ్చింది.

